జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక :38 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 30 అక్టోబర్ 2025






## గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

రాజకీయ లబ్ధి కోసం జిల్లాల ఏర్పాటు

పరిపాలనకు అనుగుణంగా మార్పులు,చేర్పులు

కేబినేట్ సబ్‌కమిటీ మరోమారు భేటీ

వివరాలు వెల్లడించిన మంత్రులు అనగాని, నారాయణ,నాదెండ్ల

2లో..



# ఏపీకి మరో తుఫాన్..!



## పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

- రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది
- ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం
- పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి
- నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం
- సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం
- పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు
- ఏరియల్ సర్వే ద్వారా పరస్థితిని సమీక్షించిన సిఎం

జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు.

## తుఫాన్‌తో విద్యుత, రవాణాకు తీవ్ర నష్టం

**సత్వర చర్యలతో విద్యుత్ పునరుద్ధరణ**

**అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్న**



అమలాపురం: మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాధుర్,

ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.



## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్



## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

## అవసరమైతే తప్ప బయటకు రావద్దు



వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు

పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి

అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

## తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు



ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ

ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు



సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు

విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలి

పాముకాటు మందుతో పాటు ఔషధాలు సిద్ధంగా ఉంచాలి

కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ఆదేశాలు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

అమరావతి: గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ది పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజనలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి సమావేశమై తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపైరాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో మంగళవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై ఈ సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శ కాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు కమిటీలో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజక వర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్లపై కొందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకుందని వివరించారు. ల్యాండ్ పూలింగ్ కింద 30,635 మంది రైతులకు 34,911.23 ఎకరాలు కేటాయించాల్సి ఉందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ 2,727 మంది రైతులకు 3,188 ఎకరాల్లో ఎ÷–లాట్‌ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷–లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ఎ÷–లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే నాలుగు నెలల్లో ఎ÷–లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయొద్దని కోరారు మంత్రి నారాయణ. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే జిల్లాల పునర్వ్యవస్థీకరణ నివేదిక ఇస్తామని పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని అధ్యయనం చేసి నివేదిక ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

**రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్**

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్దాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్–21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్‌÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

పట్నా: బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

# పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను



కొనసీమ: మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్చలు

అమరావతి: మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు.
వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశిరచారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు
ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశర చేశారు.

## మొంథా తుఫాన్ ప్రభావం



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది., ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమ్జ్గ÷న్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## అవసరమైతే తప్ప బయటకు రావద్దు



హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.
మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు.

## తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, విదర్భా ప్రాంతాలకు తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే కొన్ని గంటల్లో ఏపీ,తెలంగాణ, విదర్భా, మరాఠవాడాలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానంతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్–మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లాలకు ఈప్రమాదం పొంచివుంది. మరాఠవాడా సమీప ప్రాంతాలలైన నాందేడ్, హింగోలి, పర్భణీ.విదర్భా ప్రాంతం కూడా ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలో ఉన్నాయి. బుల్దానా, అకొలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్పూర్ జిల్లాలకు ఎ÷–లాష్ ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయి. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లొదని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని సూచించింది. రైతులు పంటలు, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతవారణ శాఖ పేర్కొంది.

# ఆత్మకూరు అర్బన్ కాలనీ జలమయం ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ కాలనీ రాత్రి కురిసిన భారీ వర్షంతో జలమయమైంది. వర్షపు నీరు అనేక ఇళ్లలోకి చేరి గృహ సామగ్రి దెబ్బతినడంతో నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి నాయకురాలు ఇందిరమ్మ ఆధ్వర్యంలో జాకీర్ భాషతో కలిసి కాలనీని సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆమె, వారికి అవసరమైన సదుపాయాలు మరియు నిత్యావసర వస్తువులు అందేలా చర్యలు తీసుకుంటానని, ఈ విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భనలో టిడిపి నాయకులు నజ్మున్, మౌళి భాష, మధు, కిరణ్, జావీద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**



తుఫాను బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటావని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమే ఉందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని కూటమి కార్యకర్తలు ఇప్పటికే తుఫాను ప్రభావిత గ్రామాల్లో మకాం వేసి ప్రజలకు అవసరమైన సాయం అందిస్తున్నారని వెల్లడించారు.

# ఐఎంఏ నంద్యాల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులుగా డాక్టర్ కె. శ్రీనివాసరావు.**
**కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ రఫీ.**
**45 మందితో కార్యవర్గం ఏర్పాటు**
**రెండు సంవత్సరాల పదవీకాలం**
**నవంబర్ 11న ప్రమాణ స్వీకారం**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**





భారత జాతీయ వైద్య సంఘం అనుబంధంగా నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 500 మంది వైద్యులు సభ్యులు గా ఉన్న నంద్యాల ఐఎమ్ఎ కు రెండు సంవత్సరాల పదవీకాలం కోసం 45 మందితో కూడిన పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఐఎంఏ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ఎన్నికల అధికారిగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు

2025-26 వ సంవత్సరానికి అధ్యక్షులుగా కర్నూలు వైద్య విధాన పరిషత్ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కె. శ్రీనివాసరావు, 26 - 27 వ సంవత్సరానికి డాక్టర్ పనిల్ కుమార్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. మిగిలిన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుంది.

కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగమణి, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ ,డాక్టర్ హరిత కోశాధికారిగా, డాక్టర్ షబ్నం, డాక్టర్ ఫ్రాంక్ మోహన్ సంయుక్త కార్యదర్శులుగా, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఫణీంద్ర రెడ్డి నిర్వాహక కార్యదర్శులుగా, సహ కోశాధికారిగా డాక్టర్ లలిత లను ఎన్నుకున్నారు.

అదేవిధంగా వివిధ విభాగాలకు సమన్వయకర్తలుగా మహిళా విభాగానికి డాక్టర్ కల్పన, మిషన్ పింక్ హెల్త్ విభాగానికి డాక్టర్ అరిఫా బాను, అకాడమిక్ విభాగానికి డాక్టర్ సుసుమ, వైద్య సంక్షేమ విభాగానికి డాక్టర్ రవికాంత్ రెడ్డి, ప్రొఫెషనల్ ఇన్సూరెన్స్ విభాగానికి డాక్టర్ గెలివి సిద్ధార్థ లు బాధ్యతలు నిర్వహిస్తారు.

కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ విజయబాబు, డాక్టర్ రాధికా జ్యోతి, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ క్రాంతి చైతన్య, డాక్టర్ దిలీప్ కుమార్ రెడ్డి ,డాక్టర్ బండి భరత్ కుమార్ రెడ్డి ,డాక్టర్ వి.వి.ఎం. మురళి ,డాక్టర్ మహమూద్,డాక్టర్ మణిదీప్, డాక్టర్ సంపత్ రెడ్డి ,డాక్టర్ అనిత, డాక్టర్ రవితేజ, డాక్టర్ విష్ణుప్రియ లను ఎన్నుకున్నారు.

ఐఎంఏ రాష్ట్ర శాఖ లో నాయకులుగా ఉన్న మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ,మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ వసుధ,రాష్ట్ర ప్రొఫెషనల్ ఇన్సూరెన్స్ స్కీమ్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్,నంద్యాల ఐఎంఏ తక్షణ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ నంద్యాల కు గతంలో అధ్యక్షులుగా పని చేసిన డాక్టర్ సహదేవుడు,డాక్టర్ఆదినారాయణ,డాక్టర్ వేణుగోపాల్ గుప్తా,డాక్టర్ వినోద్ కుమార్,డాక్టర్ జఫరుల్లా ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యవర్గ సమావేశాల్లో పాల్గొంటారు. ఐ ఎమ్ ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ ఐఎంఏ ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో, పట్టణ వాడ లలో వైద్య శిబిరాలను నిర్వహించాలని, వైద్యుల పరిజ్ఞానాన్ని నిత్య నూతనంగా అభివృద్ధి చేసుకోవడానికి నిరంతర వైద్య విద్య సదస్సులు నిర్వహించాలని కోరారు. నూతన అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 సంవత్సరాల చరిత్ర గల నంద్యాల ఐఎంఏ కీర్తి ప్రతిష్టలు నిలబెట్టే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 11వ తేదీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామని తెలిపారు. ఐఎంఏ నంద్యాల నూతన అధ్యక్షులు డాక్టర్ కె. శ్రీనివాసరావు. ఐఎంఏ నంద్యాల నూతన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ.

# జల దిగ్బంధనంలో అనుపూరూ గ్రామం

**సుమారు 1000 ఎకరాల పంట నష్టంపంట కోతకు సిద్ధంగా ఉన్న పంట నీట మునిగి మొలక వచ్చినట్లు తెలిపిన రైతులుప్రభుత్వం స్పంచించి రైతు లను ఆదుకోవాలి అని కోరుకుంటున్న రైతులుఎలాంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా సర్పంచ్ , పోలీస్, మరియు రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షిణ**



**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

పాణ్యం మండలం అనుపూరు గ్రామం కుందూ నది ఒడ్డున ఉన్నటువంటి రైతుల పొలాలు మినుము మరియు మిరప పంటలు జొన్న, మొక్కజొన్న శనిగ పంటలు నీటమునిగినవి దాదాపుగా 1000 ఎకరాల పంట నష్టం జరిగినట్టు అనుపూరు గ్రామ ప్రజలు తెలిపారు అలాగే గ్రామం మొత్తం చుట్టూ నీరు చేరడం తో రాక పోకలు లేక ఇబ్బందులు పడుతున్నారు.. రైతులు కే ఎన్ శరభ. శరభ అయ్యా ,S.నాగేశ్వర్ రెడ్డి L. శివ శేషుడు, L.శీను ,G.నారాయణరెడ్డి, M.జయరాముడు,M. ఖాజా హుస్సేన్, A.రామానుజనేయులు వీరి పంటలు జొన్న, మొక్క జొన్న,పొగాకు,మిరప,వరీ,శనిగ ,మినుము, ఇలా అన్నిరకాల పంట కోతకు సిద్ధంగా ఉన్న పంట నీట మునిగి మొలకెత్తడంతో రైతులు తీవ్ర నష్టం వాటిలిందని వాపోతున్నరు వెంటనే ప్రభుత్వం స్పందించి సహకరించవలసిందిగా రైతులు కోరుతున్నారు..

## మొంథా తుఫాన్ తో గర్భిణి స్త్రీలు అప్రమత్తంగా ఉండాలి

**ఇమ్యునైజేషన్ డాక్టర్ కమల కుమారి**






**/అరకులోయ ఉదయం న్యూస్/**

అల్లూరిసీతారామరాజు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చట్టు కమలకుమారి అరకు లోయ డుంబ్రిగుడ మండలాలికి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, మరియు సిబ్బందిని ఆమె ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు వారి సహకారంతో గర్భిణి స్త్రీ లకు అంబులెన్సులో అరకు లోయ హాస్పిటల్ గర్భిణి స్త్రీల హాస్టల్ కి సురక్షితంగా చేర్పించారు అదేసమయంలో ఆరోగ్యపరిస్థితి స్వయంగా డాక్టర్ కమల కుమారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసు కున్నారు తర్వాత ప్రెగ్నెంట్ హాస్టల్ ని తనికి చేశారు పి హెచ్ ఎన్ జానకమ్మ ఏఎన్ఎం ఎమ్ఎల్ హెచ్ పిలు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుండాల తాండలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీకారం చుట్టారు. బుధవారం రోజున మండల పరిధిలోని గల గుండాల తాండ గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్,హేమ్ల నాయక్ లు గ్రామ ప్రజల ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పెద్ద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని,నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని వారు ప్రజలకు తెలియజేసి ప్రజల నుండి సంతకాలను సేకరించారు. కోటి సంతకాల కరపత్రాలను సేకరించి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు అందజేసి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేసే విధంగా చర్యలు చేపడతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,గుండాల తాండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్ష చట్టరీత్యా నేరం.

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




లింగ వివక్ష చట్ట రీత్యా నేరమణి, దేశ వ్యాప్తంగా బేటీ బచావో - బేటీ పడావో లక్ష్య సాధన కోసం కృషి జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. న్యూ ఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీనడ్డా అధ్యక్షతన 31వ కేంద్ర పర్యవేక్షణ మండలి సమావేశం జరిగిందని కేంద్ర పర్యవేక్షణ మండలి సభ్యురాలు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1994 అమలు, ప్రగతిని సమీక్షించి, లింగ సమానత్వం, మహిళా రక్షణ, గర్భనిర్ధారణకు ముందు, తర్వాత లింగ వివక్ష నిర్మూలన వంటి అంశాలపై చర్చించామన్నారు. దేశవ్యాప్తంగా "బేటీ బచావో - బేటీ పడావో" లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా ఈ సమావేశం ముఖ్యమైన అడుగుగా నిలిచిందన్నారు.

## తుఫాన్ మధ్యలో ప్రజలకుధైర్యం నింపిన అధికారి కమిషనర్ బి శేషన్న



**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

పట్టణంలో మొంతా తుపాన్ ప్రభావంతో వర్షాలు, గాలులు కొనసాగుతుండగామున్సిపల్ కమిషనర్ బి. శేషన్న స్వయంగా లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. పలు కాలనీలు, వీధుల్లో నీరు నిల్వల పరిస్థితిని పరిశీలించారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఆరు చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికిటిఫిన్, భోజనం, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలు కల్పించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో శుభ్రత, విద్యుత్, మెడికల్ సదుపాయాలపై అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్,

ఇన్స్పెక్టర్లు లక్ష్మినారాయణ, శివ ప్రసాద్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ౧"ప్రజల భద్రతకు ప్రాధాన్యం. ఎవరూ ఇబ్బందులు పడకుండాఅన్ని ఏర్పాట్లు చేశాం" అని తెలిపారు.

# కృష్ణా నదిలో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు

**బెల్లంకొండ, ఉదయం న్యూస్, అక్టోబర్ 29 :**



మోంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, ప్రజల ప్రాణరక్షణ సమాజ శ్రేయస్సును ప్రధాన ధ్యేయంగా తీసుకుని జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. దీనిలో బాగంగా కృష్ణా నదిలో చేపలు పట్టుకోడానికి పరసగాని. శ్రీను,శ్రీరామ్ నగర్ కాలనీ, మేళ్లచెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. మిషన్ బోటు వేసుకొని తోటి జాలర్లతో కలసి కృష్ణా నదిలోకి వెళ్ళడం జరిగింది. రాత్రి చేపల వేట ముగించుకొని తిరుగు ప్రయాణం లో తన బోటు మిషన్ చెడిపోవడం వలన దగ్గరలో ఉన్న చిన్న ఒడ్డు ప్రాంతానికి చేరుకున్నట్లు, తుఫాను తీవ్రత కారణంగా ఎటూ వెళ్లలేక దిక్కుతోచని స్థితిలో ఉండగా బెల్లంకొండ ఎస్సై. ప్రవీణ్ కుమార్ రాబడిన సమాచారం మేరకు సత్తెనపల్లి డిఎస్పీ. హనుమంత రావు, పెదకూరపాడు సర్కిల్ సీఐ .సురేష్ పర్యవేక్షణలో వారి సిబ్బందితో కృష్ణానది నీటి ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తిని స్థానిక జాలర్ల సహాయంతో చాకచక్యంగా రక్షించి, సురక్షితంగా బంధువులకు అప్పగించారు.

## మొంథా తుఫాన్ తో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**ఆదివాసి గిరిజన సంఘం పొద్దు బాల్ దేవ్**


**అరకులోయ ఉదయం న్యూస్, అక్టోబర్ 29 :**



మండలం చినలబుడు పంచాయితీ దొరవలస,గొందివలస,తుడుం గ్రామాల్లో మువ్వల రాజు,వంతాల దస్మత్,గొల్లూరి సొన్ను పంటపొలాల్లో తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి పంటను ఆదివాసి గిరిజన సంఘం బృందం పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ భీకరమైన మొంథా తుఫాన్ ప్రభావం అల్లూరి సీతారామరాజు జిల్లాలో తీవ్రమైన ప్రభావం చూపిందని వరి, చోడి , రాజ్మా పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లిందని రెవెన్యూ, వ్యవసాయ శాఖల జిల్లా మండల అధికార యంత్రాంగం సమగ్రమైన సర్వేలు చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని పంట బీమా పథకం అమలు చేయాలని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు మంజూరు చేయాలని అనేక ప్రాంతాల్లో కల్వర్టు ,రోడ్లు, వంతెనలు కొట్టుకు పోయాయని తక్షణమే మరమ్మతు చేయాలని కూలిపోయిన పాఠశాల భవనాలను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేసి నిర్మించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం చినలబుడు పంచాయతీ నాయకులు పెసా కార్యదర్శి ముసిరి మల్లన్న ,కొర్రా సుబ్బారావు ,కొర్రా రాజు, ముసిరి అప్పన్న, అప్పారావు ,మువ్వల రాజు, మామిడి రాంబాబు, గెమ్మెల దాసు పాల్గొన్నారు

## మూడు నెలల చిన్నారి గుండె సంబందిత వైద్యం కోసం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు గ్రామానికి చెందిన గజ్జెల మల్లేశ్వరి కుమారుడు 3 నెలల చిన్నారి ( భూమా యశ్వంత్ రెడ్డి ) కొద్ది రోజుల నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ తిరుపతిలోని శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. తప్పనిసరిగా సర్జరీ (ఆపరేషన్) చేయాలని వైద్యులు చెప్పడంతో ఆర్థిక ఇబ్బందితో బాధపడుతున్న చిన్నారి తల్లి నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ కాల్ చేసి విషయం చెప్పిన వెంటనే స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఎల్ ఓ సి కోసం ఎంపీ లెటర్ ఇచ్చి విజయవాడలో సంబంధిత అధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి అవసరమైన రెండు లక్షల రూపాయలను (2,00,000) గుండె ఆపరేషన్ కోసం మంజూరు చేయించడం జరిగింది. తమ బాధను అర్థం చేసుకొని ఆపరేషన్ కోసం ఎల్ వో సిమంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి గజ్జెల మల్లేశ్వరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉదయం న్యూస్

# తుఫాను సహాయక చర్యలు పై దృష్టి సారించండి

**తుఫాను కారణంగా తలెత్తిన నష్టాన్ని అంచనాలు సిద్ధం చేయండి**

**తుఫాన్ లో సమర్ధవంతంగా పని చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు**

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



**ఉదయం న్యూస్ అల్లూరి**

జిల్లా పాడేరు, అక్టోబర్ 29: తుఫాను కారణంగా తలెత్తిన నష్టాన్ని అంచనా వేయడం, సహాయక చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. తుఫాన్ లో సమర్ధవంతంగా పని చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ లో నిరంతరంగా క్షేత్ర స్థాయి లో తిరుగుతూ, సమర్ధవంతంగా జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది 24/7 పని చేసారని, వారి సేవలు ఆమోఘమని, వారందరినీ జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా మన సేవల పట్ల సంతృప్తి చెంది అభినందించారని కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తి తో ఇంకో రెండు రోజులు పని చేయవలసి ఉంటుందన్నారు. అలాగే గ్రామ స్థాయిలో నాయకులు, యువత ముందుకు వచ్చి ఈ విపత్తు సమయంలో అండ గానిలిచిన ప్రతీ ఒక్కరికి అభినందించారు. విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనా, గృహ నష్టం సర్వే మరియు సహాయ కేంద్రాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులపై దృష్టి సారించాలని అధికారులు ఆదేశించారు. రాబోయే 2-3 గంటలలో గరిష్టంగా ఎంతవరకు విద్యుత్‌ను పునరుద్ధరించగలరో అంచనా వేసి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ మొదట 150 ఎకరాల వరకు మాత్రమే పంట నష్టం ఉందని నివేదించినప్పటికీ, ఈ సంఖ్య ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున సెన్సిటివ్‌గా వ్యవహరించాలని ఆదేశించారు. నష్టాన్ని అంచనా వేసేటప్పుడు ఫోటోలు, వీడియోలు, పూర్తి డాక్యుమెంటేషన్‌తో కూడిన ప్రిలిమినరీ ఎస్టిమేట్ పంపాలన్నారు, దీని ఆధారంగా పోస్ట్ సైక్లోన్ ఎన్యూమరేషన్ బృందాలను నియమిస్తామన్నారు.

విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, మండల్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు ఏడీలు రైతుల వద్దకు వెళ్లి, నీట మునిగిన పంటలకు ఏం చేస్తే బతికే అవకాశం ఉంటుందో సలహాలు ఇచ్చి దగ్గరుండి పనులు చేయించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు కలిసి పనిచేస్తూ, తుఫాను వల్ల ఎంత ప్రాథమిక నష్టం జరిగిందో, ఎన్యూమరేషన్ ఎప్పుడు ప్రారంభించాలో తెలియజేస్తూ కంట్రోల్ రూమ్‌కు రియల్ టైమ్ డేటా పంపాలన్నారు. తుఫాను కారణంగా పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న గృహాలు 106 కాగా ప్రతి దెబ్బతిన్న ఇంటికి సంబంధించి, వీఆర్ఓలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కనీసం నాలుగైదు ఫోటోలతో పాటు రిపోర్ట్ పంపాలని ఆదేశించారు. నష్టం తాజాగా తుఫాను వల్లనే జరిగిందా, లేక గతంలోనే ఉందా అనే విషయాన్ని తప్పనిసరిగా ధృవీకరించాలి అన్నారు. నష్టం ఎ స్థాయిలో ఉందొ చూసి ధ్రువీకరించి, ఇంటి యజమాని పేరు, ఆధార్ నంబర్, బ్యాంక్ అకౌంట్, ఫోటోలతో కూడిన పూర్తి వివరాలను పంపాలన్నారు. మండల ప్రత్యేక అధికారి స్పెషల్ ఆఫీసర్లు ఈ నివేదికలను ధృవీకరించి, కౌంటర్‌సైన్ చేసి పంపాలాన్నారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న పాత నష్టపు ఫోటోల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిజమైన బాధితులకు మాత్రమే న్యాయం జరిగేలా దృష్టి సారించాలన్నారు.

# ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే జయసూర్య

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మొంథా తఫాన్ వర్షపాతం కారణంగా కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామానికి వెళ్లే దారిలో వితృతంగా ప్రవహిస్తున్న వి.ఆర్.ఎస్.పి వాగు ఉధృతిని పరిశీలించి ప్రజలకు కావలసిన సదుపాయాలను కల్పించాలని అధికారులకు ఆదేశించిన నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు.

# నిర్వాసితులకు భోజనం సదుపాయం ఏర్పాటు చేసి వారి ఇళ్లవద్దకే పంపిణీ

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




తుఫాను కారణంగా ఆత్మకూరు పట్టణంలో పలు ప్రాంతాల్లో వర్షపునీరు ఇళ్లలోకి చేరడంతో గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వాసితులకు భోజనం సదుపాయం ఏర్పాటు చేసి వారి ఇళ్లవద్దకే పంపిణీ చేసిన ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు.

# అన్నదాతలకు ఆందోళన వద్దు.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం. వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి. అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి దాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. వనపర్తి జిల్లా పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. జిల్లా మొత్తంలో మొదటి విడతగా 396 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో మహిళా సంఘాల ద్వారా 170 కేంద్రాలు. PACS ద్వారా 218 కేంద్రాలు. మెప్మా ద్వారా 8 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బుధవారం పెద్దమందడి మండలం వెల్టూరు, చిట్యాల సమీపంలోని వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రఘుపతిరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ ప్రముఖ వైద్యులు, పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎత్తం రవి, లక్కాకుల సతీష్, గోపాల్పేట ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీలారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యురాలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంత ప్రజలకు నష్టపరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలి :సిపిఎం

**ఆత్మకూరు ఉదయ న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూర్ : పట్టణంలోని నంద్యాల రోడ్డు నుంచి భవనాశి వరకు ప్రవహించే గుండ్లకమ్మ వాగు వెంబడి నివసిస్తు ప్రతి సంవత్సరం కురిసే వర్షాల వల్ల గుండ్లకమ్మ వాగు కన్ను ఎర్ర చేసింది అంటే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, లు అన్నారు.

సోమవారం నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల గుండ్లకమ్మ వాగు వెంబడి ఉన్నటువంటి కాలనీలలోతెల్లవారుజామున దాదాపు 4:30 నుంచి 2 అడుగుల నీళ్లు ఇళ్లలోకి చేరుకోవడం తో ఇందిరా నగర్, గరీబ్ నగర్ జలీల్ నగర్,ఏకలవ్య నగర్,పద్మావతి నగర్, తాతయ్య గుడి లక్ష్మి నగర్,హుస్సేన్నా నగర్ తదితర కాలనీలో ప్రజలు తెల్లవారుజామున 4:00 నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కున గడిపారు అన్నారు.. ఈ పాపం గత పాలక ప్రభుత్వాలదే అని వారు విమర్శించారు. గత అనేక సంవత్సరాలుగా సిపిఎం పార్టీ పోరాటాలు చేస్తూ ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి గుండ్లకమ్మ వాగును వెడల్పు చేసి రివిట్మెంటు చేయాలని డిమాండ్ చేసి కొంత బడ్జెట్ కేటాయిస్తే ఆ పనులు పూర్తి కాకపోవడంతో ఈరోజు పట్టణంలోని లక్ష్మీ నగర్, హుస్సేన్నా నగర్,పద్మావతి నగర్,తాతయ్య గుడి, ఇందిరా నగర్ ,గరీబ్ నగర్, తదితర కాలనీలో ప్రజలు వర్షా కాలము వచ్చిందంటే ఎప్పుడు ఇండ్లలోకి నీళ్లు వస్తాయో తెలియని పరిస్థితులలో ఉన్నారన్నారు.. కావున వరదలకు గురైన ఏకలవ్య నగర్, పద్మావతి నగర్,తాతయ్య గుడి,హుస్సేన్ సాగర్, కాలనీలో ఇళ్లలోకి నీరు వచ్చిన ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, జి. నాగేశ్వరావు, వీరన్న, నాయకులు రమణ ఆయా కాలనీలో ప్రజలు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎస్పీ అమిత్ బర్దర్

**/అరకులోయ ఉదయం న్యూస్/**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఐపీఎస్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దర్, ఐపీఎస్ అరకులోయ మండలంలోని సుంకరిమెట్ట, గాలికొండ, బిసుపురం గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన మోంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు, రోడ్లపై చెట్లు పడిపోవడం, రవాణా అంతరాయం వంటి పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్వయంగా పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బందికి రోడ్లపై పేరుకున్న చెత్త, చెట్లు ఇతర అడ్డంకులను తొలగించే వరకు అక్కడే ఉండాలని, ప్రజల రాకపోకలు సులభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాలు కొనసాగుతున్నా కూడా రోడ్లను పూర్తిగా శుభ్రం చేసి, నీటి ప్రవాహం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ ఫీల్డ్ సిబ్బంది కృషిని అభినందిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కంట్రోల్ రూమ్‌తో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు డీఎస్పీ షేక్ షెహబాజ్ అహ్మద్, అరకు సీఐ.ఎల్. హిమగిరి ఎస్ఐ గోపాలరావు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధనలను కాలరాస్తున్న హాలహర్వి ఎంఈఓ ఈరన్న

**జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు లేకుండా ఎమ్ఆర్సి లో మకాం మార్చిన హెచ్ఎం**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



హాలహర్వి మండలంలో ప్రభుత్వ నియమ నిబంధనలను కాలరాస్తున్న ఎంఈఓ ఈరన్నను మరియు హెచ్ఎం రామకృష్ణారెడ్డిని విచారణ జరిపి సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘ నాయకులు ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ ఆరోపించారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఎంఈఓ తన విద్యాశాఖ అధికారుల ఆదేశాలు లేకుండా హలహర్వి మండల విద్యాధికారి వారి కార్యాలయం లో కార్యాలయ పనులు నిమిత్తం ( జీతాలు చేయటం, సర్వీస్ రిజిస్టర్లు నిర్వహణ ) ఉపాధ్యాయులను వారి వద్దనే అనగా కార్యాలయల్లోనే ( పాఠశాల లకు వెళ్లకుండా ) వున్నారని, అలాంటి పనులకు ఏ మాత్రం టీచర్లను వినియోగించుకోకూడదు అని గౌరవ పాఠశాల కమీషనర్ గారు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

అయినప్పటికీ హలహర్వి మండల విద్యాధికారి ఈరన్న సదరు ఉత్తర్వులు లెక్క చేయకుండా హలహర్వి ఎంపీపీ యస్ హెచ్ఎం రామకృష్ణారెడ్డి ని %Meo% నియమించుకొని ఆయానా పాఠశాల లలో హాజరు వేసిన తరువాత కార్యాలయ పనులకు వినియోగించుకుంటున్నారు. ఆ నెపం తో సదరు టీచర్ పాఠశాల లకు వెళ్లి హాజరు వేసుకొని పాఠశాలలకు దుమ్మా కొడుతున్నారు అంతేకాకుండా కీలకమైన పనులు,

జీతాలు చేయడం సర్వీస్ రికార్డులు నిర్వహణ, పాఠశాల గ్రాంట్ బిల్లులు, ఇంక్రిమెంట్లు, మెడికల్ బిల్లులు తదితర పనులు చేయడం జరుగుతుంది. ఆయన ఎన్నో యెల్ల నుండి పాఠశాలలకు వెళ్లకుండా తన జాబ్ చాట్ ని మరిచి తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తాను చెప్పిందే వేదం అనేలాగ ఈయన వ్యవహరించడం జరుగుతుంది కావున సదరు ఉపాధ్యాయుడిని, %Meo% ను వెంటనే విచారణ జరిపి విధులు నుంచి తొలగించి శాఖ పరమైన చర్యలు తీసుకొని విద్యా వ్యవస్థ కు న్యాయం చేయవసినిధిగా వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

# ఆత్మకు షిరిడి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రయాణికులలకు భోజన ఏర్పాట్లు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



షిరిడి సాయిసేవా సమితి, ఆత్మకూరు అధ్వర్యం లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దోర్నాల రూట్ లో బస్సులు బంద్ అయినది కనుక ఆత్మకూరు బస్టాండ్ లో చాలామంది ప్రయాణికులు ఆగిపోయినారు ఈ కారణంగా మన సేవా సమితి తరపున వారికి మధ్యాహ్నం కలర్ రైసు కూర్మ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమము అధ్యక్షులు సూర్యనారాయణ ట్రెజరర్ సత్యసాయి శ్రీను ఉపాధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి, సుబ్బరామయ్య,జాయింట్ సెక్రెటరీ సోము గౌడ్ మరియు జక్కా మురళి వారి ఆధ్వర్యంలో జరిగింది. ఆర్ఎస్ఎస్ వారి సహాయ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

# ఎమ్మెల్యేల తీరు మారాలి"వి. ఆర్ .రామిరెడ్డి..

**తాడిపత్రి అక్టోబర్ 29(ఉదయం న్యూస్):**



తాడిపత్రి పట్టణంలోని విఆర్. రామిరెడ్డి కార్యాలయంలో బుధవారం నాడు తాడిపత్రి వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా మనుగడ సాగించాలంటే నాయకులు కార్యకర్తలు ఎనలేని కృషి లేకుంటే ఏ ఎమ్మెల్యే అయినా గెలవడం అసాధ్యం? రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వాలన్నా, దేశ ప్రధానమంత్రి అవ్వాలన్న కార్యకర్తలే మూలాధారం. కానీ ఇవాళ కార్యకర్తలు ఎమ్మెల్యేల చేతుల్లో బలి పశువులవ్వుతున్నారు. ఏరు దాటిన తర్వాత తెప్పను తగిలేసినట్లు ఉంది ఈనాటి కార్యకర్తల పరిస్థితి. గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రం సంపదలు సృష్టించుకుని మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలిగిపోతున్నారు. ఏదో కొందరి కార్యకర్తలకు మాత్రమే అర కొరక సాయం చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఈనాడు కార్యకర్తలు అందరూ ఆర్థికంగా, మానసికంగా ఎంతో నలిగిపోతున్నారు. ఎటువంటి పార్టీ కార్యక్రమాలు జరపాలన్న పార్టీ కార్యకర్తలు లేకుండా ఎటువంటి కార్యక్రమాలు జరపడం దుర్లభమే? సభ్య సమాజంలో పార్టీ కార్యకర్తలకు విలువలు పెంపొందించాలి. ప్రతి కార్యకర్తకు పార్టీ అధ్యక్షులు ద్వారా గుర్తింపు కార్డులు విధిగా ఏర్పాటు చేయించాలి. కార్యకర్తలు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి కార్యకర్తల "వెల్ఫేర్ స్కీములు" ఏర్పాటు చేయించి ఆర్థికంగా నలిగిపోతున్న కార్యకర్తలందరినీ ఆదుకోవాలి.

# అధికారులంతా అప్రమత్తంగా ఉండండి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తప్పనిసరి పరిస్థితుల్లో తప్పా ప్రజలు ఎవరు బయటకు రావద్దు, అధికారులు వెంటనే ముందస్తు సహాయక చర్యలు చేపట్టండి. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు కోరారు.

విస్తారంగా కురుస్తున్న వర్షాతో రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందేనని, మన తెలంగాణ రాష్ట్రం అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ వద్దేపల్లి హనుమంతు కోరారు. రాష్ట్ర ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు కోరారు.

33 జిల్లాల ప్రజానీకానికి వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో రాష్ట్ర ప్రజలు అన్ని జిల్లాలు. అన్ని మండలాలు, అన్ని గ్రామాలలో వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని,దానికి సంబంధించి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు.. అధికారులను కోరారు.

ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసుకోవాలని, రైతులు వ్యవసాయానికి వెళ్ళే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, కరెంట్ పోల్స్ సరి చూసుకోవాలని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు కోరారు.

ఉదయం న్యూస్



## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కురుకుంద గ్రామ జెడ్పి హైస్కూల్ విద్యార్థిని- డి.సఫియా ఎంపిక:-బి.వెంకటస్వామి (హెచ్ఎం)

**ఆత్మకూర్ ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు మండలంలోని, కురుకుంద గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న డి.సఫియా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు- బి. వెంకటస్వామి తెలిపారు. ఈ నెల 22వ తేదీన కర్నూలు డీఎస్ఎ లో జరిగిన అండర్- 17 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ మంచి అవకాశాన్ని రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరచావలసిందిగా కోరడమైనది. వాలీబాల్ లో మంచి శిక్షణ ఇచ్చి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకు కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు బి.మురళి నాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈనెల 30వ తేదీ జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో డి.సఫియా పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యాయుడు బి.మురళి నాయక్ తెలిపారు. డి.సఫియా ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఇరగాయి పాఠశాల భవనం నేలమట్టం

**/అరకులోయ ఉదయం న్యూస్/**



అరకులోయ మండలం ఇరగాయి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిధిలవస్త చేరి పాఠశాల పరిస్థితి గురించి ఎన్నోమార్లు ఉన్నతధికారులకు వివరించిన ఎలాంటి లాభం లేదని విద్యార్థు తల్లిదండ్రులు వాపోయారు గత రెండు రోజులు నుండి వారీగా కురుస్తున్న మంథా తుఫాను కారణంగా బుధవారం పాఠశాల భవనం కూలిపోయింది అదృష్టవశాత్తు ఘటన సమయంలో ఎవరు లేని కారణంగా పెద్ద ప్రమాదం తప్పిందన్నారు తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి మా ఊరి పాఠశాల భవనం మంజూరు చేసి నిర్మాణం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు కోరుతున్నారు

## అప్పర్ సాగిలేరు ప్రాజెక్టును సందర్శించిన బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం కలసపాడు మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామ సమీపాన అప్పర్ సాగిలేరు ప్రాజెక్టు కు దాదాపుగా నాలుగు అడుగుల మేర వరద నీరు ప్రవాహించడంతో సగిలేరు పరిసర ప్రాంతా ప్రజలకు ముందస్తు చర్యలకు భాగంగా కలసపాడు మండల పరిధిలోని పునరావస కేంద్రాన్ని ఏర్పాటు చేసి సిద్ధంగా ఉన్నాయని మండల తాసిల్దార్ మధురవాణి డిప్యూటీ తాసిల్దారు మోహన్ రాజు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డీ శ్రీనివాస్ క లసపాడు ఎస్ఐ తిమోతి తెలిపారు.తుఫాను కారణంగా ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ఇరిగేషన్ అధికారులు మల్లికార్జున్ పోరుమామిళ్ల సోషల్ ఆఫీసర్ డ్రామా పిడి ఆదిశేషారెడ్డి పోరుమామిళ్ల తాసిల్దారు చంద్రశేఖర్ రెడ్డి అప్పర్ సాగిలేరు ప్రాజెక్టును సందర్శించి సగిలేరు ప్రాజెక్టు గురించి సున్నంగా పరిశీలించి గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన ఎగువ ప్రాంతమైన ప్రకాశం జిల్లా గిద్దలూరు నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి ఎక్కువ మోతాదులలో వర్షంపు నీరు నమోదు ఆవడం వలన వరద నీరు ఎక్కువ గా మోతాదులో అయే అవకాశం ఉందని అప్పరు సగిలేరు ఈ పరిసర ప్రాంతాలలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తుచర్యలు చేపట్టారు.

## తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు అప్రమంతంగా ఉండాలని

**మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



"మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## మత్స్య కార్మికులకు చేప పిల్లలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



గవర్నమెంట్ ఉచిత చేప పిల్లలు ఎక్కడ ఉన్నాయి మత్స్యకారుల సంఘం మాజీ యువజన అధ్యక్షులు ఉందే కోటి అంజి.వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 5000 నుంచి పదివేల వరకు చెరువులు కుంటలు గవర్నమెంట్ సబ్సిడీ ద్వారా ఉచిత చేప పిల్లలను ప్రతి సంవత్సరం విడుదల చేసేవారు ఈ సంవత్సరం చేప పిల్లలు లేక మత్స్యకారులు చేపల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు కావున గవర్నమెంట్ సబ్సిడీ పిల్లను విడుదల చేసేలా మత్స్యకార సంఘం అధికారులు ఏడి అధికారులు గవర్నమెంట్ కు అధికారులు తక్షణమే స్పందించి గవర్నమెంట్ కు ప్రతిపాదనలు పంపించి చేపల రైతులకు మత్స్యకారులకు చేప పిల్లలు విడుదల చేసి అండగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి , కి మరియు దానికి సంబంధించిన శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు . ఉందే కోటి అంజి విజ్ఞప్తి చేశారు

# అర్హులందరికీ ఇళ్ల పట్టాలు,రేషన్ కార్డ్ లు

**రాయచోటి ,అక్టోబర్ 29: (ఉదయం ప్రతినిధి)**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు రేషన్ కార్డులు అందజేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భరోసా ఇచ్చారు బుధవారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం మండలంలోనిస్వగ్రామం బోడి రెడ్డి గారి పల్లెలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు మంత్రి మండిపల్లి ఆదేశాలు జారీ చేశారు .మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.రాబోయే ఆరు నెలల్లో రింగ్ రోడ్ నాలుగు లైన్ల అభివృద్ధి మరియు ఫ్లైఓవర్ పనులు పూర్తి చేస్తాం.పట్టణంలో జాతీయ రహదారి రింగురోడ్ అభివృద్ధి పనులను అధికారులు నాయకులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా ఇక్కడ మదనపల్లి రోడ్లో ఫ్లైఓవర్ నిర్మాణం చేపడుతున్న సుమారు 7.5 కోట్ల రూపాయలతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుంది ఇప్పుడు రాయచోట్లో కడప అలాగే గండి రోడ్డు అక్కడ నుంచి గాలివీడు రోడ్డు అక్కడి నుంచి మదనపల్లి రోడ్ నుంచి ఇప్పుడు పీలేరు రోడ్డు వరకు కూడా డబల్ లైన్ రోడ్డు నీటుగా కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఈ వర్క్ అంతా వచ్చే ఆరు నెలల్లో పూర్తవుతుంది ఇప్పుడు ముఖ్యంగా ఇక్కడ చిన్న చిన్న సమస్యలు కూడా అధికారులు దృష్టికి తీసుకొని రావడం జరిగింది ఎవ్వరికీ ఏ విధమైన ఆటంకాలు లేకుండా 120 అడుగులు ఏదైతే ముందు గవర్నమెంట్ నిర్దేశించారు ఆ 120 అడుగులు రోడ్డును మాత్రమే తీసుకోవడం జరుగుతుంది దాంట్లో ఫ్లైఓవర్ వర్కుకు సంబంధించి చుట్టుపక్కల రెండు పక్కల కూడా ఇక్కడ ప్రయాణించే వాళ్లకు ఇక్కడ చుట్టుపక్కల ఉన్న ఇండ్లకు రేపు రాబోయే కాలంలో కాలనీ వాళ్లకు కూడా ఏ విధమైన సమస్యలు ఏమైనా అక్కడ కూడా డ్రైనేజీ అలాగే సర్వీస్ రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని మీడియాకు తెలిపారు..ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు మరియు ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు బోనమల ఖాదరవలి,సురేష్ రెడ్డి,కొండా రెడ్డి, జంగం రెడ్డి తదితరులు పాల్గొన్నారుమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమై పలు అభివృద్ధి విషయాలు చర్చించిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి

పట్టణంలోని స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ప్రొద్దుటూరు పట్టణం అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు గురించి చర్చించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.ఈ సందర్భంగా మంత్రి గారు ఎమ్మెల్యే కి గౌరవప్రదంగా దుశాలవ గజమాలతో ఘనంగా సత్కరించి, వారికి కావాల్సిన పనులను, సమస్యలను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలఎకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.స్థానిక కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధి మరియు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలోఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు.. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మంత్రి గారికి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.రోడ్డు ప్రమాదంలో మరణించిన కొత్తపల్లి విశ్వ(24) భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 23. 00 కోట్ల రూపాయలతో నిర్మితమవుతున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను పరిశీలించిన మంత్రిలిచిన్నమండెం మండలం, కొత్తపల్లె గ్రామంకు చెందిన టిడిపి కార్యకర్త విశ్వ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్వ మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.విశ్వ కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని తెలియజేశారు.. అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ నందు 23. 00 కోట్ల రూపాయలు నిధులతో నిర్మిస్తున్న నూతన క్రిటికల్ కేర్ యూనిట్ను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆ మంత్రి మండిపల్లి ఆదేశించారు.అన్నమయ్య జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ తో సమీక్షిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో హరి జవహర్ లాల్

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి అక్టోబర్ 29**



డాక్టర్ జవహర్ లాల్ సెక్రటరీ రెవిన్యూ ఎండోమెంట్ వారు బుధవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేశారు.వీరికి దక్షిణా గోపురం వద్ద పూర్ణ కుంభం తో ఆలయ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ స్వాగతం పలికారు. ఆలయం లో నిర్వహించే గోపుజా లో పాల్గొన్నారు. అనంతరం స్వామి, అమ్మవారి దర్శించు కున్నారు. మృత్యుంజయ లింగం వద్ద వేద పండితుల ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం,తీర్థ ప్రసాదాలు ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ జవహర్ లాల్ కు అందజేశారు. వారితో పాటు ప్రోటోకాల్ ఎ ఈ ఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం,ఎపి ఆర్ ఓ రవి, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఏబీఎన్ పాలెం లోనికి చేరిన వర్షపు నీరు

**ఆత్మకూరు ఉదయ న్యూస్ ప్రతినిధి**

నంద్యాల జిల్లా ఆత్మకూరు స్థానిక ఏబీఎం పాలెం వరద వర్షపు నీటితో మునిగిపోయిందని గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాగు ఉద్రిక్తంగా ప్రవహించడంతో ఏబీఎం పాలెం లోకి వరద నీరు చేరుకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వర్షపు నీరు ఇళ్లలోనికి చేరుకోవడం ద్వారా వంటలు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని విషసర్పాలు వస్తున్నాయని కాలనీవాసులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల ABM PALEM. 4 వార్డు 81 వ.బూతు నందు పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గారు మరియు ప్రదానకార్యదర్శి అబ్దుల్లాపురం బాషా గారు నాగూర్ గారు మహిళా అధ్యక్షురాలు సరోజమ్మ, %VRO% జ్యోతి గారు, టీడీపీ నాయకులు రమేష్, బాలరాజు పాల్గొన్నారు..

## తుఫాను దాటికి కూలిపోయిన పాఠశాల ప్రహరీ గోడ



కూలిపోయిన పాఠశాల ప్రహరీ గోడ

**రాజుపాలెం, ఉదయం న్యూస్, అక్టోబర్ 29 :**

పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం కోటనెమలిపురి గ్రామంలో మాదిగ పల్లెలో ని ఎంపీపీ ఎస్ హెచ్ డబ్ల్యు స్కూలు ప్రహరీ గోడ బుధవారం హఠాత్తుగా కూలిపోయింది. ముంతా తుఫాను వల్ల గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొలాలు పైనుంచి వచ్చే నీరు మొత్తం పల్లెలోని స్కూల్ లోకి వెళ్లాయి. స్కూలు గోడ పూర్తిగా బలహీనపడటంతో ఒక్కసారిగా కూలిపోయింది. ముంతా తుఫాను వలన గత రెండు రోజులుగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలకు సెలవు ఇవ్వడం జరిగింది. దీంతో పెద్ద ప్రమాదమే తప్పిందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

## శ్రీకాళహస్తి ఆలయం అవినీతి.

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి అక్టోబర్ 29**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో అవినీతి పెరిగిపోతోందని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు శ్రీకాళహస్తి ఆలయ అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. చెప్పులు కౌంటర్ . సెల్ ఫోన్ కౌంటర్, కారు పార్కింగ్ లో అవినీతి దాగి ఉందని తెలిపారు.. ఆలయంలో జరిగే అవినీతి జోలికి తాను వెళ్లడం లేదని. మీరు చేసే అవినీతి అంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజీవ్ గాంధీ పేరు మీద, కాంగ్రెస్ పార్టీ పాలనలో శ్రీకాళహస్తిలో వేలాదిమందికి ఇల్లు ఇచ్చామని కట్టుకున్న వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో 20 వేల ఎకరాల భూములు స్వాహా చేశారని. లక్ష కోట్ల రూపాయలు ఆస్తులు ఆక్రమించారని చెప్పారు. జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన భూ ఆక్రమణలపై వెంటనే విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బత్తయ్య నాయుడు, నరేంద్ర నాయుడు, సమీవుల్లా, కూలి రవి, జనార్ధన్ రెడ్డి, శివయ్య, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

## డీప్‌ఫేక్ మోసాలకు "సేఫ్ వర్డ్" సజ్జనార్ కీలక సూచన!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



డీప్‌ఫేక్ మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరికగొంతు, ముఖం మార్చి డబ్బులు డిమాండ్ చేస్తున్న కేటుగాళ్లు.

కుటుంబ సభ్యులతో 'సేఫ్ వర్డ్' ఏర్పాటు చేసుకోవాలని సూచనసందేహాస్పద కాల్స్ వస్తే రహస్య పదం అడగాలని వెల్లడి.

మోసాలు గుర్తిస్తే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి:టెక్నాలజీ సాయంతో విస్తరిస్తున్న డీప్‌ఫేక్ మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలను అప్రమత్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ, ఉపయోగించి మనకు తెలిసిన వారి ముఖం, గొంతును సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు 'సేఫ్ వర్డ్' రహస్య పదం, ఒకటే సురక్షితమైన మార్గమని ఆయన సూచించారు. మోసం చేసే విధానం ఇదేసైబర్ నేరగాళ్లు మన కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల ముఖం, గొంతును ఏఐ టెక్నాలజీతో క్లోన్ చేస్తున్నారు. ఆ తర్వాత మనకు వీడియో లేదా ఆడియో కాల్ చేసి, తాము ఏదో అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్నామని నమ్మించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.

అచ్చం మనకు తెలిసిన వారిలాగే మాట్లాడటంతో చాలామంది సులభంగా మోసపోతున్నారు. ఈ తరహా మోసాలు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయని, ఈ ఏడాది చివరి నాటికి వీటి వల్ల సుమారు రూ.70,000 కోట్ల నష్టం వాటిల్లవచ్చని పై-ల్యాబ్స్ నివేదిక అంచనా వేసినట్లు సజ్జనార్ పేర్కొన్నారు.సేఫ్ వర్డ్ ఎలా పనిచేస్తుంది?ఈ డీప్‌ఫేక్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు ముందుగానే ఒక 'సేఫ్ వర్డ్' లేదా రహస్య కోడ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఎప్పుడైనా మీకు తెలిసిన వారి నంబర్ నుంచి గానీ, కొత్త నంబర్ నుంచి గానీ కాల్ వచ్చి డబ్బు అడిగితే, ముందుగా ఆ సేఫ్ వర్డ్‌ను చెప్పమని అడగాలి. వారు సరైన పదం చెప్పలేకపోతే అది మోసపూరిత కాల్ అని గుర్తించాలి.

ఎలాంటి పరిస్థితుల్లోనూ వాస్తవాలు నిర్ధారించుకోకుండా డబ్బు పంపవద్దని ఆయన స్పష్టం చేశారు.తెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, కేవలం రూపం, స్వరం చూసి మోసపోవద్దని సజ్జనార్ హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి డీప్‌ఫేక్ కాల్స్ చేసి డబ్బులు అడిగితే, వెంటనే మోసమని గ్రహించి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# ట్రాక్టర్ లోన్ చెల్లించని రైతు...

**అకస్మాత్తుగా సీజ్ చేసిన కెనరా బ్యాంక్ అధికారులు**

**ఆవేదనలో అన్నదాత: అప్పు కట్టలేదని ట్రాక్టర్‌ను తీసుకెళ్లిన సీజ్ అధికారులు!**

**నందవరం: (ఉదయం న్యూస్)**




మండలంలో వరుస పంట నష్టాలతో అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ రైతుకు కెనరా బ్యాంక్ అధికారులు గట్టి షాకిచ్చారు.ట్రాక్టర్ లోన్ బకాయి ఉన్న కారణంగా,రైతుకు ముందస్తు సమాచారం ఇచ్చినా కూడా బకాయిలు కట్టడానికి సోమత లేక ఇబ్బంది పడుతూ మరి కొంత సమయం ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది రైతు ఈరన్న మాటలు లెక్కచేయకుండా నేరుగా ఇంటి దగ్గర ఉన్న ట్రాక్టర్‌ను తాళాలు పలగొట్టి సీజ్ చేసి,లాక్కెళ్లారు.దీంతో ఆ రైతు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది.తెలిసిన వివరాలు మేరకు నందవరం గ్రామానికి చెందిన రైతు పేరు అంజనమ్మ భర్త తొలిసన్న ఏడు సంవత్సరాల క్రితం వ్యవసాయ పనుల కోసం నందవరం సిండికేట్ బ్యాంక్ ప్రస్తుతము కెనరా బ్యాంక్ బ్యాంకు నందు ట్రాక్టర్ కొరకు అప్పు తీసుకున్నారు నాలుగు సంవత్సరాల నుండి రెగ్యులర్ గా కంతులు చెల్లిస్తుంది గత రెండు సంవత్సరాల క్రితం నుండి వర్షాలు సరిగా కురవకపోవడం పోవడంతో పంటలు దిగుబడి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కి సరిపోక పోవడంతో బ్యాంకు అప్పు సకాలంలో చెల్లించలేదనే నేపథ్యంతో నలుగురు సీజ్ అధికారులు బ్యాంకు మేనేజర్ ఇంటి వద్దకి వచ్చి లోన్ బకాయిల గురించి మాట్లాడిన కొద్దిసేపటికే, వారు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి పంటలు సరిగలేక

ఇబ్బంది పడుతున్నాము అంజనమ్మ కుమారుడు మాట్లాడుతూ మాకు రెండు నెలలు టైం ఇవ్వండి బకాయిలు చెల్లిస్తానని రైతు వేడుకున్నా వారు కనికరించలేకాపోయారు.రైతు అంజనమ్మ ఆవేదనలినాకు వేరే ఆధారం లేదు. ఈరన్న సమాచారం ప్రకారం ఈ ట్రాక్టర్ ఉంటేనే నా వ్యవసాయ పనులు సాగుతాయి. పంట అమ్మాక తప్పకుండా అప్పు కడతానని చెప్పినా వినలేదు. ఒక దళిత రైతును పంట వచ్చినమ్మడే కడ్తామన్నా కూడా నా మాట వినకుండా బలవంతంగా తాళం పగలగొట్టి ట్రాక్టర్‌ను తీసుకెళ్లారుని నా బతుకుతెరువును లాక్కుపోయారు అని వాపోయింది.చట్టం ఏం చెబుతోంది?తదుపరి చర్య:ఈ సంఘటనపై రైతు అంజనమ్మ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.



కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం కందిమల్లాయపల్లె గ్రామంలో శ్రీ కాలజ్ఞాని జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు నివసించిన నివాస గృహం తేది 28-10-2025 రోజున కురిసిన వర్షానికి కూలిపోవడం విచారకరం. కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న అధికారులు దీనికి సమాధానం ఏమని చెబుతారో.... స్వామి నివాస గృహం రాత్రి సమయంలో కూలిపోవడంతో ఎలాంటి ప్రాణం నష్టం జరుగలేదు. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యంతో శ్రీ స్వామి వారి నివాస గృహం కూలిపోవడం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని చెప్పవచ్చు. దీనిపై శ్రీయుత దేవాదాయ శాఖ కమీషనర్ స్పందన ఏమిటో..... - శ్రీ కాలజ్ఞాని

# మొంథా తుఫాన్ ప్రభావంతో ఉధృతంగా ప్రవహిస్తున్న భవనాసి వాగు వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ప్రభుత్వ అధికారులు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు:-మొంథా తుఫాన్ ప్రభావంతో భవనాసి వాగు వరద ఉధృతితో పాములపాడు మండలంలోని, ఇస్కాల నందీశ్వర ఆలయం దగ్గర, చెలిమిల్లా రహదారిపై ప్రవహిస్తున్న ప్రాంతాలను నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, పంచాయతీరాజ్ శాఖ డిఇ-హెద్ది.ఈరన్న, మండల స్పెషల్ ఆఫీసర్ రాజు, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, వెటర్నరీ డాక్టర్ పి.భాస్కర్, ఈ ఓ ఆర్ డి-ఎం.సులోచన, పి ఆర్ ఏఈ- బి.వి.యన్.రాఘవేంద్ర ప్రసాద్, పిఐయు ఇంజనీర్ లు- టి.ఏ. వహీద్ భాష, శ్రీదేవి, వెంకటరమణ, తదితరులు పరిశీలించడం జరిగింది. ఈ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నియోజకవర్గ మండల అధికారులు పాములపాడు, కొత్తపల్లి మండలాలను కలిపే మార్గాలు కంబాలపల్లె గ్రామం నుండి ఇస్కాల గ్రామానికి వెళ్లే మార్గంలో నందీశ్వరాలయం దగ్గర భవనాసి వాగు ఉధృతితో ఆలయము, పంట పొలాలు నీట మునిగి సముద్రంలో నీరు ప్రవహిస్తున్నది. దీని కారణంగా కే.సి. కెనాల్ వృధా నీరు తెలుగు గంగ మీద ఉన్న సూపర్ పాస్ వంతెన ద్వారా భవనాసి వాగుకు వెళ్ళేది, కానీ భవనాసి వరద నీరు రివర్స్ గా ప్రవహిస్తుండడంతో తెలుగు గంగ బ్రిడ్జి మీద, ఇతర ప్రాంతాల ద్వారా ప్రవహించి మొక్కజొన్న, వరి పంటలను ముంచేత్తడం జరిగింది. అదేవిధంగా పాములపాడు నుండి కొత్తపల్లి మండలానికి వెళ్లే చెలిమిల్ల రహదారిపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షం కారణంగా భవనాసివాగు పోటెత్తి వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పాములపాడు కొత్తపల్లి మండలాలలోని దాదాపు 22 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ భవనాసి వాగు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న రహదారులు, పంట పొలాలు జలదిగ్బంధంలో మునిగిపోవడంతో పోలీస్, రెవెన్యూ, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు ఈ ప్రాంతాల గుండా వెళ్ళవద్దు అని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మొత్తానికి గత ఆరు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాల వలన రైతుల పంట పొలాలు నాశనమై, భారీ నష్టాన్ని మిగిల్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాల టిడిపి నాయకుడు మేకల.జాన్ బాబు, సమాజ సేవకుడు-కలబండి.అంకన్న, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో

నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

# ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మసాక్షితో విధులు నిర్వహించాలి

**అత్యాశకు పోయి అవినీతికి పాల్పడరాదు**

**అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ**

**కర్నూలు ,అక్టోబర్ 29 ఉదయం న్యూస్ ప్రతినిధి**




:-ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మసాక్షితో విధులు నిర్వహించాలని , అత్యాశకు పోయి అవినీతికి పాల్పడరాదని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ -2025 కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ పాల్గొని సబికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... ఈనెల 31 వ తారీఖున స్వర్గీయ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా రాష్ట్రంలో అవినీతి నివారణ పై ప్రజలకు , ఉద్యోగస్తులకు అవగాహన కార్యక్రమం అక్టోబర్ 29 నుండి నవంబర్ 2 వరకు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి లక్షల మందితో పోటీపడి పరీక్షలు రాసి సాధించిన ఉద్యోగాన్ని ప్రజల అభివృద్ధి కోసం చేయాలని , మనకున్న ఈ ఉన్నతమైన స్థానాన్ని నిలబెట్టుకోవాలని ఆ విధంగా ప్రజలకు సేవ చేసే అవకాశం మనకు మాత్రమే ఉన్నదని తెలిపారు. ప్రజలు కట్టే పన్నుల నుండి మనకు ప్రతినెల జీతాలు వస్తున్నవని అది గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని అంతేకానీ ప్రజలకు చేయవలసిన పనుల కొరకు అవినీతికి పాల్పడి వారి నుండి పైకం ఆశించరాదని డిఆర్ఓ తెలియజేశారు. ప్రస్తుతం అధికారులు సరిగా పని చేయని చో రాష్ట్ర ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా విషయాలు ప్రజల నుంచి సేకరించుకొని తగిన చర్యలు తీసుకుంటూ ఉందని , కావున ఉద్యోగులు సి సి ఏ రూల్స్ కు అనుగుణంగా ప్రజలకు , ప్రభుత్వానికి సేవలు అందించాలని తెలిపారు. ఈమధ్య ఉద్యోగస్తులకు కొందరి ఫేక్ ఫోన్ కాల్స్ మరియు డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్ కాల్స్ వస్తూ ఉన్నవని వాటికి భయపడకుండా తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని , నిజాయితీతో పని చేయాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగి తన వద్ద నిబంధనల మేరకు వేయి రూపాయల కంటే ఎక్కువ నగదు ఉంచుకోరాదని తెలియజేశారు. ఆరోగ్యంగా ఉండటమే మంచి సంపదని అది గుర్తుంచుకొని ఉన్నదానితోనే సంతోషంతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని కోరారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి అవినీతి నిరోధక శాఖ డిఎస్పి సోమన్న మాట్లాడుతూ...అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమం ఒక వారం రోజులు పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలు 2000 సంవత్సరం నుండి జరుగుతూ ఉన్నవని తెలిపారు. లంచం ఇవ్వడం తీసుకోవడం రెండు నేరమేనని ,ఆ విధంగా చేసిన వారిపై కేసులు ఉంటాయని , కేసు రుజువైతే తీసుకున్న వారు ఏడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని , సమాజంలో అట్టడుగు స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందని , అవమానాల పాలు కావలసి ఉంటుందని , కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని ,మనశ్శాంతి కోల్పోతారని అన్ని రకాలుగా కష్టాలు, నష్టాలు అనుభవించవలసి ఉంటుందని తెలిపారు. ఉద్యోగి తన వద్ద వెయ్యి రూపాయల కంటే ఎక్కువ నగదు ఉంచుకోరాదని అంతకుమించి ఉన్నట్లయితే అది అవినీతి సొమ్ముగా భావించవలసి ఉంటుందని తెలిపారు.అవినీతి నిరోధక కేసులు ఐదు రకాలుగా ఉంటాయని ట్రాప్ , హౌస్ సర్చ్ , అధిక ఆదాయం , నిధులు దుర్వినియోగం ,అసెట్స్ కేస్ సర్ప్రైజ్ చెక్ మొదలగు విధానాల ద్వారా అవినీతిని అరికట్టే చర్యలు ఉంటాయని తెలిపారు. కావున ఉద్యోగస్తులు నిజాయితీతో ఉద్యోగ ధర్మాన్ని పాటించి ప్రజలకు సేవ చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా చిన్నపిల్లల ఆరోగ్య శాఖ అధికారి (డి సి హెచ్ ఎస్) జఫరుల్లా మాట్లాడుతూ... అవినీతికి ఉద్యోగస్తులు దూరంగా ఉండాలని ఇచ్చిన సందేశం అందరిని ఆకర్షించింది మరియు మంచి అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివరాముడు మరియు కొంతమంది ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా అవినీతి నిరోధక శాఖ ఇన్స్పెక్టర్లు కృష్ణ , రాజా ప్రభాకర్ ఉద్యోగస్తులు పాటించవలసిన నియమాలు ,సూచనలు ,కేసుల వివరాలు తెలుపుతూ అవినీతికి దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులు మరియు ఉద్యోగస్తులు హాజరయ్యారు

# తీరప్రాంతాలో విపరీతమైన ఆదురుగాలులు

విశాఖపట్టణం:మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది.

రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహారా కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్దులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న రైతులు.

**ఆత్మకూరుఉదయం న్యూస్ ప్రతినిధి**

తుఫాను కారణంగా నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం స్థానిక మార్కెట్ యార్డులో పువ్వాడి సాంబశివుడు కృష్ణాపురం గ్రామము రైతు నిలువ పెట్టుకున్న మొక్కజొన్న పంట నీటిలో మునిగిన మొక్కజొన్న పండించుకుని నీటిపాలైనందుకు లబోదిబోమంటూ తన ఆవేదన వ్యక్తం చేశాడు.రైతే రాష్ట్రాన్ని వెన్నెముక అంటున్నారే గాని రైతులకు వారు పండించిన పంటను భద్రత కొరకు గోడౌన్ ఏర్పాటు చేసి రైతులకు భరోసా ఇవ్వాలని ఏ ఒక్క అధికారికి ఆలోచన లేదని రైతులు వాపోయారు.జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ ఆకాల వర్షాల వలన నష్టపోయిన రైతుకు ఎకరాకు 30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని రైతులు ప్రభుత్వం వారిని కోరారు. ఈ అకాల వర్షాల వల్ల మొక్కజొన్న రైతులను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వా ఉన్నత అధికారులను కోరారు.



# ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !




ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు. గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా ఏర్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్సు అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరవాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

**దొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి.**




# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

## పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల

## మరింతగా తగ్గుతుందన్న అంచనాలు



హైదరాబాద్: దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా-చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగు తోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రాయాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# తిరుమలలో మంచు దుప్పటి



## ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు

తిరుమల: మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు.
పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే

## కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

అమరావతి: మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు.

# దూసుకువస్తున్న మొంథా తుఫాన్

**కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం**

**తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు**

**గంటకు 90 నుంచి వంద కి.మీ వేగంతో ప్రచండగాలులు**



విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.
తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తున్నారు.

# కేంద్రానికి దివాళాకోరు విధానం

**ఎల్ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర**

**టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన**




**విజయవాడ:** ఎల్ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడు కోవచ్చని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారుల కుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమం కోసం తమ సంఘం కృషి చేస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో బందీగా మార్చడంలో మోడీ సఫలమయ్యారని విమర్శించారు.
ఇదిలావుంటే ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిందేనని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆదానీకి మేలు చేసేందుకు ఎల్ఐసిని బలిచేస్తున్నారని అన్నారు.

# బాబీ కొల్లి చిరు కాంబినేషన్‌లో మెగా 158



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఆయన లైన్‌లో ఉన్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో ఒకటి దర్శకుడు బాబీ కొల్లి (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం. చిరు జన్మదినం సందర్భంగా ఈ సినిమాను ప్రకటించడంతో మెగా ఫ్యాన్స్‌లో భారీ ఎ÷-జగైట్‌మెంట్ నెలకొంది. 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం మరో సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ 'బ్లడీ బెంచ్‌మార్క్ సెట్ చేసిన బ్లేడ్' అనే ట్యాగ్‌లైన్‌తో మెగా మాస్ హిస్టీరియాను పెంచింది. రక్తంతో తడిసిన చిలుక ఆకారం, గొడ్డలి డిజైన్ చూసి ఇది రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇక ఈ సినిమాలో చిరంజీవితో పాటు మరో స్టార్ హీరో కూడా కీలక పాత్రలో నటించబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ ఈ సినిమాలో భాగమవుతున్నాడని తమిళ వర్గాలు పేర్కొన్నాయి. ఇది కేవలం గెస్ట్ రోల్ కాదు, ఫుల్ లెంగ్త్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని టాక్. చిరు కార్తీ స్క్రీన్ షేర్ చేస్తారన్న ఈ వార్త మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. మలయాళ బ్యూటీ మాళవికా మోహనన్ హీరోయిన్‌గా నటిస్తారని వార్తలు వస్తున్నాయి. ఇక బాలీవుడ్ యాక్టర్-డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారని టాక్.సంగీతాన్ని ఎస్. థమన్ అందించనున్నారు. ఇటీవలే ఆయన ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ధృవీకరించారు. 'మెగా 158' చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేసేలా షూటింగ్ షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.త్వరలోనే ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటుల జాబితా అధికారికంగా వెల్లడించనున్నట్లు చిత్ర బృందం

# గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను తిరస్కరించిన వంగా



నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళురాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే...

'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మాములూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు. నిజానికి తాను మల్టిపుల్ టాస్క్ చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు. తాను గతంలో దర్శకత్వం వహించిన 'చి.లా.సౌ.', 'మన్మధుడు -2' చిత్రాలలో అందుకే నటించలేదని తెలిపాడు. కానీ ఈ సినిమాలో మాత్రం ఆ పాత్ర చేయకతప్పలేదని అన్నాడు. నిజానికి రాహుల్ ఫస్ట్ ఛాయిస్ అయిన సందీప్ రెడ్డి వంగా ఈ పాత్రను చేసి ఉంటే... సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అయ్యి ఉండేది. ఎందుకంటే... 'పుష్ప' సినిమా తర్వాత హిందీలో రష్మికా మందణ్ణకు మళ్ళీ ఆ రేంజ్ హిట్ ఇచ్చిన సినిమా 'యానిమల్'. దాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రశ్మిక స్క్రీన్ షేర్ చేసుకుని ఉంటే... ఖచ్చితంగా అది ఉత్తరాది ఆడియెన్స్ లోనూ క్యూరియాసిటీ

# ఆనాటి సీన్ ఇప్పటికీ గుర్తుంది బాహుబలి నిర్మాణంపై రాజమౌళి

బాహుబలి రెండు పార్టులను కలిపి ఒకే సినిమాగా తీసుకువస్తున్న క్రమంలో ఈ రీ రిలీజ్ సినిమాకు భారీ క్రేజ్ వస్తోంది. రెండు పార్టులను కలపడంతో పాటు కొన్ని కొత్త సీన్లను కూడా యాడ్ చేసినట్టు తెలుస్తోంది. ఇక మూవీని ప్రమోట్ చేయడానికి రాజమౌళి, ప్రభాస్, రానా రెడీ అయిపోయారు. ఈ ముగ్గురూ కలిసి తాజాగా ఓ ఇంటర్వ్యూలో సందడి చేశారు. బాహుబలి సమయంలోని చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో ప్రభాస్ మాట్లాడుతూ.. పదేళ్లు అవుతోంది కదా.. మీకెలా అనిపిస్తోందని అడిగాడు. తనకు ఇప్పటికీ కొన్ని సీన్లు అలాగే మైండ్ లో ఉండిపోయాయని తెలిపాడు జక్కన్న. మరీ ముఖ్యంగా కట్టప్ప బాహుబలిని చంపడానికి కత్తి పట్టుకున్న టైమ్ లో ఇచ్చిన ఎక్స్ ప్రెషన్లు ఇప్పటికీ తన మైండ్ లో ఉండిపోయాయన్నాడు. అలాగే భళ్లాల దేవుడి విగ్రహాన్ని పైకి లేపే సమయంలో చేతులు వణికాయంటూ ప్రభాస్ గుర్తు చేసుకున్నాడు. ఇక ప్రభాస్ సభలో తల నరికే సీన్ గురించి కూడా మాట్లాడుకున్నారు. ఆ సీన్ మూడో రోజు ప్రభాస్ తల నరుకుతాడని రానా గుర్తు చేశాడు. అవును అది ఆ సీన్ లో చాలా బాగుంటుంది అన్నాడు రాజమౌళి. అవును అది మాట్లాడుకోవడానికి బాగుంది కానీ అంటూ ప్రభాస్ అన్నాడు.




అంతకు మించి ప్రోమోలో చూపించలేదు. ముగ్గురూ ఇందులో సరదాగా మాట్లాడుకున్నారు. ఈ ఇంటర్వ్యూ బ్లాస్ట్ కావడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్. 'బాహుబలి: ది ఎపిక్' టైటిల్‌తో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో సందడి చేశారు. షూటింగ్ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఓ కీలక సన్నివేశం గురించి రాజమౌళి ప్రస్తావించగా.. 'ఇప్పుడు బాగానే ఉంది. కానీ, అప్పుడు..' అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. తాజాగా ప్రోమో విడుదలైంది. పూర్తి వీడియో త్వరలోనే రిలీజ్ కానుంది.



# మన శంకర్ వరప్రసాద్ గారు

హాట్ కేకులా బిజినెస్ పార్ట్ పూర్తి మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మితతో పాటు సాహు గారపాటి కూడా నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ ప్లాన్ చేయబడిన ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. దానికి కారణం అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ అనే చెప్పాలి. ఎందుకంటే, గతంలో ఆయన చేసిన అన్ని సినిమాలు కామెడీ టైమింగ్‌తోనే వర్కౌట్ అయ్యాయి. దానికి తోడు, చివరిగా ఆయన చేసిన విక్టరీ వెంకటేష్ సినిమా, సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ టైమింగ్‌తో పాటు అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ కూడా సింక్ అయితే, ఈ సినిమాని ఆపేవారే లేరని ప్రచారం. ఈ నేపథ్యంలో సినిమా బిజినెస్ కూడా హాట్ కేకులా పూర్తయినట్లుగా సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ తోనే సినిమా బడ్జెట్ అంతా కవర్ అయిపోయినట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో సినిమాల నాన్ థియేటర్ బిజినెస్ గాలిలో దీపంలా మారిపోతున్న తరుణంలో, ఏకంగా షూటింగ్ దశలో ఉండగానే నాన్ థియేట్రికల్ పూర్తి చేసుకోవడం అనేది ఒక ఆసక్తికరమైన పరిణామం అనే చెప్పాలి. ఈ సినిమా డిజిటల్ రైట్స్ జీ సంస్థ దక్కించుకున్నట్లుగా సమాచారం. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది.




# బాహుబలిలో కొత్త సన్నివేశాలు యాడ్ సినిమాటో గ్రాఫర్ సెంథిల్ కుమార్

భారతీయ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టించిన 'బాహుబలి' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకే మూవీగా 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సినిమాటో గ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ సినిమా షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ.. పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. బాహుబలి' రెండు భాగాల్లోని కొన్ని సన్నివేశాలను కట్ చేసి 'బాహుబలి: ది ఎపిక్'ను తీసుకొస్తున్నాం. ఎమోషన్ మిస్ కాకుండా ఉండేందుకు ఒక కొత్త సన్నివేశం యాడ్ చేశాం. కొత్తగా చిత్రీకరించిన సీన్ కాదు. అప్పుడు ఎడిటింగ్‌లో తీసేసిన సీన్ ఇప్పుడు ఉపయోగపడుతోంది. నేటి ట్రెండ్‌కు తగ్గట్టు కలర్ గ్రేడింగ్ మార్చాం అని అన్నారు. రాజమౌళి 'ఈగ' సినిమా తర్వాత బాహుబలి ఆలోచన చెప్పారు. ఇది విజువల్ వండర్ అని అప్పుడే నాకు అర్థమైంది. ఎలాంటి విజువల్స్ ఉంటే బాగుంటుందన్న కోణంలో కొంత రీసెర్చ్ చేశా. నిర్మాత శోభు యార్లగడ్డ, రాజమౌళిని ఒప్పించి మరీ ఈ సినిమాని డిజిటల్ కెమెరాలో షూట్ చేశా. ఈ సినిమా విషయంలో నేను తీసుకున్న కీలక నిర్ణయమదే. చాలా పెద్ద ప్రాజెక్టు కావడం, ఆ టెక్నాలజీ కొత్త కావడంతో వర్కౌట్ అవుతుందో లేదోనని వాళ్లు కాస్త టెన్షన్ పడ్డారు. రాజద్రోహి పారిపోతుంటే.. ప్రభాస్, రానా పట్టుకునే సీన్‌ను తొలుత ఓ ప్రాంతంలో షూట్

# గీత గోవిందం కి ముందే ప్రేమ మొదలైందా...?



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రేమ వ్యవహారం ఇంకా సీక్రెట్‌గానే ఉన్నప్పటికీ అందరికీ తెలిసి ఓపెన్ సీక్రెట్‌గా మారి పోయింది. ఇటీవల రష్మిక మందన్న ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో అందరూ రౌడీ స్టార్ అంటూ అరుస్తున్న సమయంలో అందరికీ తెలిసిందే అన్నట్లుగా వ్యాఖ్యలు చేసింది. అంతే కాకుండా వీరిద్దరి మ్యారేజ్ ఎంగేజ్మెంట్ కూడా జరిగిందనే విషయం కూడా బయటకి వచ్చింది. ఇద్దరూ పలు సందర్భాల్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు, కొన్ని సార్లు వారే కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చాలా సార్లు వారు ప్రేమ విషయంను చెప్పకనే చెబుతూ వచ్చారు. కొందరు మొదటి నుంచి అనుమానం వ్యక్తం చేస్తూ ఉంటే, కొందరు మాత్రం అదేం లేదు అన్నట్లుగా అనుకుంటూ వచ్చారు. తీరా ఇప్పుడు చూస్తే గతంలో జరిగిన విషయాలు అన్ని ఒకసారి గుర్తు చేసుకుంటే చాలా సార్లు ఈ విషయంకు సంబంధించి లీక్‌లు వచ్చాయి అనిపించింది.ఒక రిసార్ట్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన ఒకే పూల్ లో ఉన్నారు. అయితే విడి విడిగా సింగిల్ ఫోటోలను వారు షేర్ చేశారు. ఆ ఫోటోలను మ్యాచ్ చేసిన సమయంలో చాలా సిమిలారిటీస్ ఉన్నాయి. దాంతో చాలా మంది విజయ్ దేవరకొండ, రష్మిక ప్రేమలో ఉన్నారు ఇదే సాక్ష్యం అన్నట్లుగా సోషల్ మీడియాలో హడావిడి చేశారు. అయితే వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం ముదిరింది డియర్ కామ్రేడ్ సమయంలో అని అంతా అనుకుంటారు. కానీ అసలు విషయం ఏంటంటే గీత గోవిందం సినిమా నుంచే ఇద్దరి మధ్య కనెక్షన్ క్రియేట్ అయింది . గీత గోవిందం షూటింగ్ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు అని గతంలో వచ్చిన బాలకృష్ణ అన్‌స్టాపబుల్ టాక్ షో క్లిప్స్ ను చూస్తే అర్థం అవుతుంది. యానిమల్ ప్రమోషన్ సమయంలో బాలకృష్ణ టాక్ షో లో రష్మిక మందన్న, రణబీర్ కపూర్ పాల్గొన్నారు. అదే షో లో సందీప్ వంగ పాల్గొనారు, విజయ్ దేవరకొండకు ఫోన్ చేయడం జరిగింది.ఆ షో లో యానిమల్, అర్జున్ రెడ్డి పోస్టర్‌లను పెట్టినప్పుడు రెండు సినిమాలు తనకు చాలా ముఖ్యం అన్నట్లుగా చెప్పింది. యానిమల్ సినిమాలో నేను నటించాను కనుక ఇష్టం కాగా, అర్జున్ రెడ్డితో ఉన్న కనెక్షన్ కారణంగా ఆ సినిమా ఇష్టం అన్నట్లుగా చెప్పింది. రణబీర్ కపూర్ ఆ సమయంలో రష్మికను ఇరికించే విధంగా ఏంటి ఆ కనెక్షన్ అనడంతో హైదరాబాద్‌కి షిఫ్ట్ అయిన సమయంలో నేను మొదటగా చూసిన సినిమా అర్జున్ రెడ్డి, అందుకే ఆ సినిమా చాలా స్పెషల్ అన్నట్లుగా రష్మిక చెప్పింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,